BHARATH SAMACHAR DIGITAL

30, జనవరి 2026, శుక్రవారం భారత్ సమాచార్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



భారత్ సమాచార్, కామారెడ్డి జిల్లా: డోంగ్లి మండలంలోని పెద్ద టాక్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామపెద్దలు యువనాయకులు విలాస్ భూమిపూజ చేశారు. ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు కొలతలు ఇచ్చారు. ఈ సందర్భంగా గైక్వాడ్ విలాస్ మాట్లాడుతూ.. ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సాయిలు గొండ, ఇరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar